## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పరామర్శ

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 6 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం అనారోగ్యంతో మరణించిన ప్రముఖ న్యాయవాది కేవీఎల్ మాతృమూర్తి, సీపీఐ పార్టీ సీనియర్ నాయకురాలు కప్పల లింగమ్మ మృతదేహన్ని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఇటీవల జిల్లా కేంద్రంలోని గౌడ బజార్‌లో మృతి చెందిన గుణగంటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్ తాహేర్ పాషా, నాయకులు టైసన్ శ్రీనివాస్‌గౌడ్, అనంతుల దుర్గాప్రసాద్, ఎండీ సల్మా మస్తాన్ పాల్గొన్నారు.

## మైహోం పరిశ్రమ వివరాల కోసం డీఎల్‌పీఓ లేఖ

మేళ్లచెర్వు, ఏప్రిల్ 6 : స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరిపేందుకు తమకు పూర్తి వివరాలు ఇవ్వాలంటూ కోదాడ డీఎల్‌పీఓ యాదగిరి శనివారం స్థానిక మైహోం పరిశ్రమ ఎండీకి లేఖను పంపినట్లు పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు తెలిపారు. పరిశ్రమకు చెందిన భూమి పత్రాలు, డీటీసీపీ అనుమతి పత్రాలు, పన్నుల వివరాలను సమర్పించాలని ఆ లేఖలో పేర్కొన్నట్లు వెల్లడించారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **M/s.S.V.REAL HOLDINGS PRIVATE LIMITED** represented by its Authorized Representative **SRI MUNDLA MAHAVISHNU,** S/o Mundla Narayana Reddy had entered into Agreement of Sale Dated 27-03-2024 with **SRI POSAM VENKATA REDDY,** S/o. Narsireddy to purchase the agriculture land admeasuring Ac.12.20 Gts. in Sy. No.126/A/16/1/1, situated at Vajinepalli Village,Chintalapalem (Mallareddygudem) Mandal, Suryapet District and bounded on North: Land of HCLEPI, South: Dondapadu, East: 30 Feet Wide Road and West: Land of Posham Venkata Reddy for consideration and also paid part sale consideration to him.
If any person or persons having any concern, claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid evidence within SEVEN DAYS from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in its favour or its nominees and any objections received consequent to the scheduled time herein above will not be entertained
Hence, this public notice.

**Sd/- P. ACHUTHAM REDDY,**
**G. RAJENDER REDDY,**
**N. ADITHYA VARDHAN REDDY**
Advocates,
H.No.1-8-732/16, 1st Floor,
Bhagyanagar Jr.College Building,
Vegetable Market Road, Nallakunta,
Hyderabad. Phone: 9848896888

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client **SMT SUDHA MUNDLA**, W/o Vamshidhar Reddy Kallem had entered into Agreement of Sale Dated 27-03-2024 with **SRI POSAM VENKATA REDDY**, S/o. Narsireddy to purchase the agriculture land admeasuring Ac.0.20 Gts in Sy.No.126/A/12/2/2/1 and Ac.12.00 Gts in Sy.No.126/A2/4/2/1, situated at Vajinepalli Village, Chintalapalem (Mallareddygudem) Mandal, Suryapet District and bounded on North: Land of HCLEPI, South: Dondapadu Road, East: Land of Posham Venkata Reddy, West: Land of Posham Venkata Reddy and Land of Sy.No.114 Plots for consideration and also paid part sale consideration to him.
If any person or persons having any concern, claim, right, interest or what soever with regard to the Schedule Property, they may put forth their objections with valid evidence within SEVEN DAYS from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in her favour or her nominees and any objections received consequent to the scheduled time herein above will not be entertained.
Hence, this public notice.

**Sd/- P. ACHUTHAM REDDY,**
**G. RAJENDER REDDY,**
**N. ADITHYA VARDHAN REDDY**
Advocates,
H.No.1-8-732/16, 1st Floor,
Bhagyanagar Jr.College Building,
Vegetable Market Road,
Nallakunta, Hyderabad.
Phone: 9848896888

# రైతుల కోసం ఎంతవరకైనా కొట్లాడేందుకు సిద్ధం

- రాజకీయ కక్షతో రైతుల పొట్టలు కొడుతున్న కాంగ్రెస్
- వ్యవసాయాన్ని వంద రోజుల్లో ఆగం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రూ.2 లక్షల రుణమాఫీ చేయకపోతే ఆత్మహత్యలు మొదలవుతాయి
- మద్దతు ధరలో క్వింటాకు రూ.400 మంత్రుల జేబుల్లోకి
- సూర్యాపేట రైతు దీక్షలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో నిర్వహించిన రైతు ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ) : దేశానికే తలమానికంగా చేసిన వ్యవసాయాన్ని కేవలం వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రైతుల కోసం, వారి సంక్షేమ కోసం ఎంతవరకైనా కొట్లాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ఎండిన ప్రతి గింజకూ కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత తీసుకుని నష్టపరిహారం చెల్లించకపోతే భరతం పడుతామని హెచ్చరించారు. ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రూ.2 లక్షల రుణ మాఫీ చేయకపోతే రైతుల ఆత్మహత్యలు మొదలవుతాయన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పని చేయడమే బీఆర్‌ఎస్ బాధ్యత, ధ్యేయమని తెలిపారు. శనివారం సూర్యాపేటలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో రైతులు, బీఆర్‌ఎస్ శ్రేణులతో చేపట్టిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అన్ని రంగాలను గాలికి వదిలిందని దుయ్యబట్టారు. పంటలు ఎండిపోతుంటే రైతాంగాన్ని పరామర్శించేందుకు మండటెండలను ఖాతరు చేయకుండా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పొలం బాట పడితే ఇవేమీ పట్టని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా అధికార పార్టీ యంత్రాంగం మొత్తం క్రికెట్ మోజులో నిమగ్నమయ్యారని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ మొద్దు నిద్రను విదిలించేందుకే

కాంగ్రెస్ ప్రభుత్వ మొద్దు నిద్ర వదిలించేందుకు దీక్షలు చేపట్టామని జగదీశ్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 200 మందికిపైనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు వెల్లడించారు. రూ.2 లక్షల రుణమాఫీ, క్వింటాకు రూ.500 బోనస్, ఎండిన పంటల లెక్కలు తేల్చి ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో సీజన్ ప్రారంభంలోనే టింగ్‌టింగ్‌మంటూ రైతుల అకౌంట్లలో రైతు బంధు పడితే నేడు సీజన్ పూర్తికావచ్చినా ఇప్పటికీ రైతు బంధు ఇవ్వకపోవడంతో రైతులు అప్పులు చేసి సాగు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వంపై పోరాడేందుకు ఎటువంటి తెగింపుకైనా రైతాంగం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### హేమాహేమీలను తరిమికొట్టిన కేసీఆర్

తాము హేమామేమీలం అనుకున్న చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డినే తరమికొట్టిన కేసీఆర్‌కు చిల్లర నాయకులను తరుమడం పెద్ద పని కాదన్నారు. రైతుల కోసం ఎన్నికల నిబంధనలను పక్కన పెడదామని కేసీఆర్ చెప్పినా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. అధికారం మూర్ఖుల చేతుల్లోకి వెళ్లిందంటూ కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి ఉన్నా ఏం చేయని చేతగాని రండ ప్రభుత్వం వచ్చిందని దుయ్యబట్టారు. కేసీఆర్‌ను బదనాం చేయడం, బీఆర్‌ఎస్‌ను ప్రజల నుంచి దూరం చేయడానికే కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద కాంగ్రెస్ దుష్ప్రచారం చేసినట్లు తెలిపారు. రైతులకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉన్నా కావాలనే పిల్లర్లు కుంగాయని ప్రచారం చేశారన్నారు. రాష్ట్రంలో సాగు, తాగు నీటి సమస్య మీద సమీక్ష చేసినోడే లేడన్నారు. టాంకర్లతో నీటిని తరలించి పొలం కాపాడుకోవాలని రైతులు అగచాట్లు పడుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో వసూళ్లు చేసి ఢిల్లీలో ముడుపులు కడుతున్నారన్నారు. ఇటువంటి దుర్మార్గపు ప్రభుత్వంపై కాళేశ్వరం జలాల మొదటి ఫలితం అందుకున్న సూర్యాపేట ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీక సూర్యాపేట గడ్డ, రైతుల కోసం కొట్లాడేందుకు ఎప్పుడూ సిద్ధమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ జీడి భిక్షం, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, నాయకులు ఉప్పల ఆనంద్, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, కొణతం సత్యనారాయణరెడ్డి, తూడి నర్సింహారావు, మర్ల చంద్రారెడ్డి, రౌతు నర్సింహారావు, జూలకంటి జీవన్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### అక్రమ వసూళ్లతో గిట్టుబాటు ధరలకు మంగళం

బీఆర్‌ఎస్ పాలనలో క్వింటాకు రూ.2,500 గిట్టుబాటు దక్కగా నేడు రూ.2,100కు పడిపోవడం వెనుక కారణాలను ఎమ్మెల్యే వివరించారు. ఒక్కో మిల్లర్ వద్ద రూ.2 కోట్లు అక్రమ వసూళ్లు చేయడమే ధర తగ్గడానికి, మిల్లర్ల ఇష్టారాజ్యానికి కారణమన్నారు. క్వింటాకు రైతులకు రావాల్సిన రూ.400 మంత్రుల జేబుల్లోకి వెళ్లిందని ఆరోపించారు. జిల్లా మంత్రి ఒకరికీ తెలియకుండా మరొకరు కమీషన్ తీసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రైతుల చెమట దళారులు, ఢిల్లీ పెద్దల పాలవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.



హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, పక్కన ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

## ప్రజల గోస పట్టని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- ఓ పక్క పంటలు ఎండుతుంటే మరోపక్క క్రికెట్ చూస్తున్న సీఎం
- వంద రోజుల పాలనలో 200 మంది రైతులు మృతి
- బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్

నేరేడుచర్ల, ఏప్రిల్ 6 : పొలాలు ఎండి రైతులు అవస్థలు పడుతుంటే.. తాగునీరు లేక ప్రజల గొంతెండుతున్నా పట్టించుకోని కాంగ్రెస్ పార్టీకి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన రైతు దీక్ష కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటనే రైతు వ్యతిరేక పార్టీ అన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో సుమారు 200 మంది రైతులు ప్రాణాలను బలితీసుకున్నట్లు తెలిపారు. పంటలు ఎండి రైతులు గోస పడుతుంటే వారి సమస్యలను పట్టించుకోకుండా హ్యాపీగా ఎంజాయ్ చేస్తూ క్రికెట్ చూస్తూ గడుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలపైన ఉన్న కపట ప్రేమ అర్థం సాగర్ నీటిని ఖమ్మం జిల్లా మంత్రులు పాలేరు తీసుకుపోతుంటే మన దగ్గర ఉన్న మంత్రులు మాత్రం చూస్తూ మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా నల్లగొండ, సూర్యాపేట జిల్లా మంత్రులు స్పందించి సాగర్ నీటితో ఇక్కడి చెరువులు, కుంటలను నింపి తాగునీటిని అందించాలన్నారు. ఇటీవల సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ పర్యటించి ఎండిన పొలాలను పరిశీలించగానే ఇక్కడ సాగర్ నీరు విడుదల చేశారని, అలాగే కరీంనగర్ జిల్లాలో పర్యటించగానే కాళేశ్వరం నీటిని విడుదుల చేసినట్లు తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాదని చెప్పిన ప్రభుత్వం నేడు ఎలా నీటిని విడుదల చేసిందని ప్రశ్నించారు. కేవలం కేసీఆర్ మీద ద్వేశంతోనే రైతుల పొట్టలు కొట్టారని మండిపడ్డారు. రైతు ఎడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ఏవుసం ఏప్పుడూ బాగుపడలేదని వారి ఉసురు తప్పకుండా తగులుతుందన్నారు. ఎన్నడూ లేని విధంగా పోలీసులను, అధికారులను పెట్టి నీటిని కిందికి తరలింపు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే కష్ణమ్మ ఉన్నా ఇక్కడ ప్రజల గొంతెండుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేక పోవడంతోనే దాదాపు 60 శాతం పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోవడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటి పోయి ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మిల్లర్స్‌తో ములాకత్ అయి రైతులకు కనీస మద్ధతు ధర అందించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎండిన పంట పొలాలకు రూ.25 వేల నష్ట పరిహారం చెల్లించడంతో పాటు పండించిన పంటకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యం పడించిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. ఇప్పుడు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్న పరిస్థితి దాపురించిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదని పేర్కొన్నారు.

### ప్రజా సేవే : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

ప్రజా సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వవచ్చినట్లు, ఇక్కడ రైతులు, ప్రజలు పడుతున్న కష్టాలను తెలిసిన వాడినని, తానను ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. రైతు దీక్షలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. అలాంటి నాయకత్వాన్ని బలపర్చడం కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుమీద ఓటేసి గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై పోరాడనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కడియం వెంకట్‌రెడ్డి, నాగండ్ల శ్రీధర్, మండలాధ్యక్షులు అరిబండి సురేశ్‌బాబు, కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు అమర్, చిత్తలూరి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు చందమళ్ల జయబాబు, జక్కుల నాగేశ్వర్‌రావు, కార్మిక విభాగం మాజీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు, దొడ్డ నర్సింహారావు, కేఎల్‌ఎన్ రెడ్డి, ముల్కలపల్లి రాంబాబు, చెవుల కవిత, అలీ, నగేశ్ రాథోడ్, శ్రీహరి, లకుమళ్ల రవీందర్, గుర్రం మార్కండేయ, నాగరాజు, అనంత శ్రీను, సుదర్శన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌ను మేల్కొల్పేందుకే రైతు భరోసా దీక్ష

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు ఉద్యమం చేస్తామని, ఆ పార్టీని మేల్కొల్పేందుకే రైతు భరోసా దీక్ష చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం కోదాడలో రంగా థియేటర్ ఎదుట బీఆర్‌ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన రైతు భరోసా దీక్షలో ఆయన మాట్లాడారు. సాగునీరందక పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారం అందించాలని, ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోనే అత్యధిక ధాన్యాన్ని సేకరించిన రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. రూ.2 లక్షల రైతు రుణ మాఫీ, రైతు బంధు రూ.15 వేలు, వడ్లకు, మక్కలకు రూ.500 బోనస్, రైతు కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువొచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రైతులకు మేలు చేసే దాకా బీఆర్‌ఎస్ పోరాడుతుందని, రైతులు ధైర్యంగా ఉండాలని, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని, అండగా తాముంటామని ఆయన భరోసా ఇచ్చారు. కరెంట్ లేదు, నీళ్లు లేవు రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీలను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు కందిబండ సత్యం, బెజవాడ శ్రావణ్, శీలం సైదులు, మామిడి రామారావు, నాగరాజు, గోపాలకృష్ణ, భాగ్యమ్మ, లలితనాగమణి, పాండు, ఉద్దండు, చలిగంటి వెంకట్ పాల్గొన్నారు.



కోదాడలో చేపట్టిన రైతు భరోసా దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## ప్రశాంతంగా ఎస్ఈపీఎల్ ప్రజాభిప్రాయ సేకరణ

గరిడేపల్లి, ఏప్రిల్ 6 : మండలంలో సర్వారం రెవెన్యూ గ్రామ పరిధిలోని 278 సర్వే నంబర్‌లో శ్రీనివాస ఎడిఫైస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఈపీఎల్) క్వారీ సామర్థ్యం 15 హెక్టార్ల పెంపునకు శనివారం పరిశ్రమ ఆవరణలో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ ప్రశాంతంగా ముగిసింది. 46 మంది ప్రత్యక్షంగా, 8 మంది లిఖిత పూర్వకంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. వారిలో ఎక్కువ మంది క్వారీ పెంపునకు అనుకూలంగా ఆమోదం తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**FLAT FOR SALE**
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

**FLAT FOR SALE**
★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711.
NT-717

**WANTED**
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

**PLOT FOR SALE**
★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711.
NT-720

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# ఆరు గ్యారెంటీలని రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారు

- వంద రోజుల్లో వంద కష్టాలు తెచ్చారు
- బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నాగారం, ఏప్రిల్ 6 : ఆరు గ్యారెంటీలు అని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. ఇది ప్రకృతి వైపరిత్యం కాదని మనుషుల వైపరిత్యమని, ఇచ్చిన హామీలు అమలు చేయని ప్రభుత్వానిన గ్రామాల్లో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. శనివారం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని ఆనంద గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండు టెండలను ఖాతరు చేయకుండా రైతుల కష్టాలు తెలుసుకునేందుకు రైతుల చెంతకు కేసీఆర్ వస్తుంటే జరిగిన నష్టాన్ని పట్టించుకోకుండా క్రికెట్ మ్యాచ్‌లతో పాలకులు ఎంజాయ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ద్రోహంతోనే పంటలు నాశనమ్యాయయని జిల్లా మంత్రులు ఇద్దరూ దొంగలే అని, సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడి వసూళ్లు ఢిల్లీకి కప్పం కట్టేందుకు ఢిల్లీ యాత్రలకు పరిమితమైనట్లు చెప్పారు. ఎన్నికల హామీలు రూ.2 లక్షల రుణ మాఫీ, రూ.500 బోనస్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీజేపీ వ్యాపారస్తుల పార్టీ అని, కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేక తమ పార్టీ నుంచి వచ్చిన వారికే టికెట్లు ఇస్తున్నట్లు దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శిస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని క్వింటాకు రూ.2,500 మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్‌ను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

### ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేస్తూ శక్తి వంచన లేకుండా పని చేయాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. రాహుల్‌గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ దిక్కులేక వారినే అభ్యర్థిగా పెట్టుకున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఈ ప్రాంతానికి లాభం చేకూరుతుందన్నారు.



బీఆర్‌ఎస్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

### గ్యారెంటీలు అమలు చేయకుండా ఆగం చేస్తున్నరు. : జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు

ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆగం చేస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు అన్నారు. కేసీఆర్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం అంతా పచ్చని పంట పొలాలతో ఉండేదని, కానీ నేడు గ్రామాల్లో ఎండిన పొలాలు దర్శనమిస్తున్నట్లు తెలిపారు. 9 సంవత్సరాలుగా ఉచిత కరెంట్ ఇచ్చామని కానీ నేడు రైతులకు కరెంట్ కష్టాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు.



సమావేశానికి హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు

## ప్రజలకు అందుబాటులో ఉంటా గెలిపించండి : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్

మామూలు రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తిని తానని, గెలిచిన ఓడినా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటానని బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేశ్ అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేండ్లుగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని, ఉమ్మడి నల్లగొండ జిల్లాను మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అన్ని వృత్తుల వారికీ సముచిత స్థానం కల్పించి భారతదేశంలో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపినట్లు తెలిపారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కరువు వచ్చిందని ఉన్న బస్సులు అన్ని ఫ్రీ చేసి కాలం గడుపుతున్నారన్నారు. యాదాద్రి ఆలయాన్ని నిర్మించి దేశంలో అగ్రగామిగా నిలిపినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని ఒకరు ఖమ్మం జిల్లాలో, మరొకరు నల్లగొండ జిల్లాలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఆయిలఫెడ్ మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎస్.ఎ.రజాక్, నాగారం మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ కూరం మణీవెంకన్న, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపల్ కొత్త చైర్‌పర్సన్‌గా అనసూయ

తిరుమలగిరి, ఏప్రిల్ 6 : తిరుమలగిరి నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా శాంగటి అనసూయ ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన ఎన్నికలో మున్సిపాలిటీలోని 15 మంది కౌన్సిలర్లలో 12 మంది అనుకూలంగా ఓటు వేయడంతో అనసూయ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా కేశిడి సరళారెడ్డి ఎన్నికయ్యారు.

## నల్లాకు మోటరు పెడితే రూ.10 వేలు జరిమాన

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 6 : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని గృహ, వ్యాపార, వాణిజ్య యజమానులు మున్సిపల్ నల్లా కనెక్షన్‌కు మోటర్లు పెట్టి నీటిని వాడినట్లయితే రూ.10 వేల జరిమానతో పాటు నల్లా కనెక్షన్‌ను శాశ్వతంగా తొలగించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి పన్నులను ఈ నెల 30లోగా చెల్లించి పన్నుపై 5 శాతం మినహాయింపు పొందాల్సిందిగా సూచించారు. బిల్లు కట్టుకునే కౌంటర్లు ఆదివారం కూడా పని అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## సూర్యాపేట మార్కెట్‌కు భారీగా ధాన్యం రాక

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 6 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు పరిసర గ్రామాల నుంచి రైతులు శనివారం భారీగా 59,433 బస్తాల ధాన్యాన్ని తీసుకొచ్చారు. ఈ 7, 8, 9 మూడు రోజుల పాటు మార్కెట్‌కు సెలవు కావడంతో రైతులు భారీ ఎత్తున ధాన్యాన్ని తీసుకొచ్చారు. ఈ 10 నుంచి మార్కెట్‌లో టోకెన్ విధానం అమలు చేస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కమీషన్‌దారులు సదరు రైతులకు టోకెన్లు ఇవ్వాలని టోకెన్ ఉన్న సరుకులను మాత్రమే మార్కెట్‌లోకి అనుమతించడం జరుగుతుందన్నారు. ఎవరైనా కమీషన్‌దారులు నిబంధనలు పాటించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నీటి ఎద్దడిపై అధికారులు దృష్టి సారించాలి : ఎంపీపీ రాణి

కోదాడ రూరల్, ఏప్రిల్ 6 : మండలంలో తాగునీటి ఎద్దడిపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ మల్లెల రాణి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల సాంఘీక, సంక్షేమాధికారి పద్మ, ఎంపీడీఓ రాంచందర్‌రావు, జడ్పీటీసీ కృష్ణకుమారి పాల్గొన్నారు.

## సాగర్ నీటితో చెరువులు నింపాలి

కోదాడ రూరల్, ఏప్రిల్ 6 : నాగార్జున ఎడమ కాల్వ ద్వారా విడుదల చేసిన నీటితో కోదాడ నియోజకవర్గంలోని చెరువులను నింపాలని కోరుతూ సీపీఎం నాయకులు శనివారం ఆర్డీఓ సూర్యనారాయణరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బోర్లు, బావులు, చెరువులు ఎండిపోవడంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు.